క్లుప్తంగా

బీసీ మహిళా సర్పంచ్‌కు అవమానం


మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: స్వాతంత్య్ర దినోత్సవ వేళ బీసీ మహిళా సర్పంచ్‌ను అవమానించడం దారుణమని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్య్ర దినోత్సవాన్ని దేశమంతా పండగ వాతావరణంలో జరుపుకొంటుంటే పొలమూరు సర్పంచ్‌ను మాత్రం స్థానిక ఎమ్మెల్యే అవమానించారని ఆరోపించారు. గ్రామంలో ప్రతి ఏటా సచివాలయం-1 వద్ద జెండా వందనం జరిగేదన్నారు. ఈసారి దానికి విరుద్ధంగా, ఉద్దేశపూర్వకంగా సచివాలయం-2లో ఏర్పాటు చేశారన్నారు. ఆ కార్యక్రమానికి సర్పంచ్‌ను కనీసం ఆహ్వానించకుండా అవమానించారన్నారు. ఎప్పుడూ స్థానిక ప్రజాప్రతినిధులకే ప్రాధాన్యతనిస్తానని చెప్పే ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఈ పొరపాటుకు క్షమాపణ చెప్పాలన్నారు.

నిబంధనల ప్రకారమే సోషల్ ఆడిట్

పెదపూడి: మండలంలోని గ్రామాల్లో ఈ నెల 17న చేపట్టే సోషల్ ఆడిట్ (సామాజిక తనిఖీ)ను డీఆర్‌పీలు నిబంధనలు ప్రకారం చేపట్టాలని, వారికి ఆయా గ్రామాల అధికారులు సహకరించాలని ఎంపీపీ కేతా తులసి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సోషల్ ఆడిట్‌పై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌పీలు, సచివాలయం కార్యదర్శులు, ఇంజినీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి సంబంధించి 2024 ఏప్రిల్ ఒకటి నుంచి 2025 మార్చి 31 వరకూ ఏడాదిలో సుమారు రూ.10,88,48,331 మేర పనులు జరిగాయన్నారు. దీనికి సంబంధించి సోషల్ ఆడిట్ జరుగుతుందన్నారు. సమావేశంలో ఎంపీడీఓ కొవ్వూరి నరేంద్ర రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీఓ ఎం.సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సమ్మంగి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

అనధికార మద్యం పట్టివేత

బిక్కవోలు: మండలంలోని అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న వారిని అరెస్టు చేసినట్టు రంగంపేట ఎక్సైజ్ సీఐ సుధ శుక్రవారం తెలిపారు. రంగాపురం గ్రామానికి చెందిన జి.సత్యనారాయణ, అనపర్తి మండలం దుప్పలపూడి గ్రామానికి చెందిన బి.నాగేష్ ను అరెస్టు చేసినట్టు చెప్పా రు. వారి నుంచి 20 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలి


కంప్యూటర్లు, ఇతర సామగ్రి అందజేస్తున్న ట్రస్ట్ వైస్ చైర్మన్ త్రిమూర్తులు

పెదపూడి: విద్యాభివృద్ధికి దాతల సహకారం అవసరమని కరకుదురులోని సేవకీయం ట్రస్ట్ వైస్ చైర్మన్ పాటంశెట్టి త్రిమూర్తులు అన్నారు. ఆ ట్రస్ట్ అధినేత తలాటం మురళీకృష్ణ రూ.1,50 లక్షల ఖర్చుతో నాలుగు కంప్యూటర్లతో ల్యాబ్ ఏర్పాటు చేశారు. వాటిని స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం త్రిమూర్తులు పాఠశాల హెచ్ఎం డీవీఎస్ సుబ్బారావుకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వుంద్రు చంద్రకళ, పెద్దాడ సాగునీటి డీసీ చైర్మన్ సానా శ్రీనివాసు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చిర్రా వరప్రసాద్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మేరీమాత మోక్షారోహణ పండగ


మాట్లాడుతున్న ఫాదర్ మాణిక్యం

కోరుకొండ: మేరీ మాత మోక్షారోహణ పండగను శుక్రవారం కోరుకొండలో ఆర్‌సీఎం క్రైస్తవులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రెవరెండ్ ఫాదర్ మాణిక్యం మాట్లాడుతూ దేవునిపై అమితమైన విశ్వాసానికి మేరీమాత నిలువెత్తు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఉపదేశి బెల్లపు డేవిడ్, సంఘనాయకులు అమ్మాజీ, వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోల కార్యవర్గం ఎంపిక


నూతన కార్యవర్గ సభ్యులు

సీతానగరం: మండల వీఆర్వోల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా శుక్రవారం ఎంపికై ంది. అధ్యక్షుడిగా పి.బాబూరావు (వంగలపూడి), గౌరవ అధ్యక్షుడిగా పసలపూడి రమేష్ (చినకొండేపూడి), ఉపాధ్యక్షులుగా నామాల రత్నకుమారి (మునికూడలి), సెక్రటరీగా బి.నాగేశ్వరరావు (మిర్తిపాడు), ట్రెజరర్‌గా తాళ్లూరి విజయశ్రీ (ఉండేశ్వరపురం) నియమితులయ్యారు. నూతన కార్యవర్గాన్ని తహసీల్దార్ ఎ.శ్రీనివాస్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది అభినందించారు.


అనపర్తి ఏరియా ఆస్పత్రిలో జెండా ఎగురవేస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ రామగురెడ్డి


అనపర్తిలో జెండా వందనం చేస్తున్న సీఐ సుమంత్


రంగంపేట ఎంపీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న జెడ్పీటీసీ రాంబాబు


పెదపూడి మండల విద్యాశాఖ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కేతా తులసి


బలభద్రపురంలో జెండా ఎగుర వేసి సెల్యూట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

త్రివర్ణ శోభితం..

- వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు
- స్వాతంత్య్ర పోరాట యోధులను స్మరించుకున్న ప్రజలు
- ఘనంగా జెండా పండగ


అనపర్తి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం అనపర్తి నియోజకవర్గాల్లో ఘనంగా జరుపుకొన్నారు. వాడవాడలా జాతీయ జెండాలను ఎగురవేసి, స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అనపర్తిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్య్రం అన్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. అందరికీ మిఠాయిలు పంచారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- అనపర్తి ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామగురెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన డాక్టర్లు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు.
- అనపర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సీఐ వీఎల్‌వీకే సుమంత్ ఆధ్వర్యంలో జెండా వందనం జరిగింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎం.రామకృష్ణారెడ్డి జెండా ఎగుర వేశారు.

త్యాగమూర్తుల స్ఫూర్తి

రంగంపేట: స్వాతంత్య్ర సమర యోధులు, జాతీయ నేతల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ముమ్ముందుకు సాగుదామని జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను వైస్ ఎంపీపీ రాయుడు రాంబాబు ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయేలు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్టీ కాలనీ పాఠశాల విద్యార్థులు వందేమాతరం, జనగణమన గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, ఎంపీడీఓ వీవీ సాయిబాబు, ఎంఈఓలు కె. శ్రీనివాసరావు, మధుసూదనరావు, దేపీఎం నాగేశ్వేణి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.


బిక్కవోలు రెవెన్యూ కార్యాలయంలో..

దేశభక్తి పెంపొందించుకోవాలి

పెదపూడి: ప్రతి ఒక్కరూ దేశభక్తి భావాలను పెంపొందించుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ కేతా తులసి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వాతంత్య్ర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు పేపకాయల వెంకటరమణ, సమ్మంగి దుర్గాప్రసాద్, వల్లూరి మరియమ్మ మాజీ ఎంపీపీ కర్రి శ్రీవెంకటరెడ్డి, ఎంపీడీఓ కె.నరేంద్రరెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ ఎం.సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

- మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సీతాపతి, పెదపూడి, ఏపీత్రయం, పైన, కాండ్రేగుల సొసైటీలలో నూతనంగా నియమితులైన త్రీమెన్ కమిటీ చైరపర్సన్లు వేడుకలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఎస్.తులసీరామ్, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ-2 సీవీవీ సత్యనారాయణ, వెలుగు కార్యాలయంలో ఏపీఎం అరుణ, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు జాతీయజెండాలను ఆవిష్కరించారు.

రెపరెపలాడిన జెండా

బిక్కవోలు: మండల వ్యాప్తంగా స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి. బలభద్రపురంలో మాజీ సర్పంచ్ కొవ్వూరి సుజాత, వెంకట రామారెడ్డి ఇంటి వద్ద ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాతీయ జెండాను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి, మాజీ ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ పోతల ప్రసాద్ రెడ్డి, వైఎస్సార్ సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొవ్వూరి వెంకట రామారెడ్డి, ఎంపీటీసీ మేడపాటి ఆనందరెడ్డి, నాయకులు గుబ్బల లాబరు బాబు, సబ్బెళ్ల వీర్రాఘవ రెడ్డి, కోనాల రామకృష్ణారెడ్డి, తేతలి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

- రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బీఎస్‌వీవీ కృష్ణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తేతలి సుమ, పందలపాక వెలమపేట రామాలయం మున్సబ్ విగ్రహం వద్ద సర్పంచ్ సబ్బారపు పద్మావతి జాతీయ జెండాలను ఎగురువేశారు.

వాడవాడలా స్వాతంత్య్ర సంబరాలు


నన్నయ వర్సిటీలో జెండా వందనం చేస్తున్న వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ


రాజానగరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు


రాజానగరం మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ సీతారత్నం


సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ జ్యోత్స్న


సీతానగరం డిగ్రీ కళాశాలలో విజేతలకు బహుమతులు అందించిన ప్రిన్సిపాల్ చిట్టిబాబు


విమానాశ్రయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎయిర్‌పోర్ట్ ఇన్‌చార్జి శ్రీకాంత్

- రాజానగరం నియోజకవర్గంలో స్వాతంత్య్ర వేడుకలు
- జాతీయ జెండాలను ఆవిష్కరించిన నాయకులు

రాజానగరం: స్వాతంత్య్ర దినోత్సవ సంబరాలు నియోజకవర్గంలో అంబరాన్ని తాకేలా జరిగాయి. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మండారపు సీతారత్నం జాతీయ పతాకాన్ని ఎగురవేసి, విద్యార్థులకు స్వీట్లు పంచారు. ఎంపీడీవో జేఏ ఝాన్సీ, ఈఓపీఆర్డీ వై.వాణి, ఎంఈఓలు రామన్న దొర, జ్యోతి ప్రసాద్, సూపరింటిండెంట్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

- మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ జీఏఎల్ఎస్ దేవి, పోలీస్ స్టేషన్లో సీఐ వీరయ్య గౌడ్, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సీడీపీఓ గౌరమ్మ మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు.
- వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గంగిశెట్టి సోమేశ్వరరావు, మండల కన్వీనర్ దూలం పెద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. గ్రామ సచివాలయాలు, పంచాయతీల వద్ద ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు.
- ఆదికవి నన్నయ యూనివర్సిటీలో వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, ఎన్ఎస్ఎస్ వలంటీర్ల గౌరవ వందనాన్ని స్వీకరించారు. గ్రీన్ లెగసీతో 78 చెట్లతో 'వందేమాతరం వనం'ను ఏర్పాటు చేసి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దామన్నారు. ఏడాది కాలంలో వివిధ రంగాలలో ప్రతిభను కనబరచిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ, సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, డీన్స్, వివిధ విభాగాల అధ్యాపకులు, హెచ్ఓడీలు, ఎన్ఎస్ఎస్ పీఓలు, విద్యార్థులు పాల్గొన్నారు.
- కలవచర్లలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో ప్రధానాధికారి డాక్టర్ బీఎస్‌జీఆర్ నాయుడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.
- గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో కులపతి కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్యరాజు) జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీసీ డాక్టర్ యు. చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంఎంఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.
- జీఎస్ఎల్ వైద్య కళాశాలలో త్రివర్ణ పతాకాన్ని చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు ఆవిష్కరించారు. దివాన్‌చెరువులోని శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో ప్రిన్సిపాల్ ఏవీఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో, తూర్పుగానుగూడెంలోని ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో చైర్మన్ ఉపేంద్రరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.
- కేఎల్ఆర్ లెనోరా దంత వైద్య కళాశాల, నామవరంలోని భారతీయ విద్యా భవన్, సంపత్ నగరంలోని రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్, రాజానగరంలోని దివ్య విద్యా సంస్థలు, హర్షవర్ధన స్కూల్, కానవరంలోని గాయత్రీ జూనియర్ కళాశాలలో వేడుకలు జరిగాయి.
- వెలుగుబంద ఉన్నత పాఠశాలలో ఒకటి నుంచి 9వ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు గ్రామ పెద్ద గట్టి నారాయణరావు ద్వారా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.
- ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్య్రం వచ్చిందని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

సీతానగరం మండలంలో..

సీతానగరం: మండలంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతానగరం సచివాలయంలో మండల సర్పంచ్‌ల సమాఖ్య సంఘం అధ్యక్షుడు కోండ్రపు ముత్యాలు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఉప సర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి నాగరత్నం, మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వలవల వెంకట్రాజు, మాజీ ఎంపీపీ పెందుర్తి దేవదాసు పాల్గొన్నారు.

- మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఎం.భారతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న జెండాను ఎగురవేశారు.
- తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. డిప్యూటీ తహసీల్దార్ సునీత, ఆర్ఐ రవీంద్ర, వీఆర్వోలు పాల్గొన్నారు.
- పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై డి.రామ్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.
- పురుషోత్తపట్నంలోని సాధన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు పి.సుజ్ఞాన కుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సినీ దర్శకుడు, నటుడు యనమదల కాశీ విశ్వనాథ్ జెండా ఎగురవేశారు. అనంతరం వృద్ధులకు చేతి కర్రలు, స్టీల్ వాటర్ బాటిళ్లు, విద్యార్థులకు గొడుగులు పంపిణీ చేశారు.
- సీతానగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చిట్టిబాబు, సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు చినకొండేపూడిలో జాతీయ జెండాలను ఎగుర వేశారు.
- రోహన్ ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రయిటర్, వైఎస్సార్ సీపీ నాయకుడు పెందుర్తి దేవదాసు ఉత్తమ డెలివరీ సిబ్బందికి బహుమతులు అందించారు.

విమానాశ్రయంలో..

కోరుకొండ: రాజమహేంద్రవరం విమానాశ్రయంలో ఎయిర్ పోర్ట్ ఇన్‌చార్జి డైరెక్టర్ శ్రీకాంత్ వేడుకలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్య్ర సమర యోధులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

- కోరుకొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీపీ ఉల్లి వీరవెంకట సత్యసూర్యకుమారి జెండాను ఎగుర వేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సుస్వాగతం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.
- కోరుకొండలోని వైఎస్సార్ సీపీ మండల కార్యాలయంలో కన్వీనర్ అడపా కనకరాజు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

మెగా రక్తదాన శిబిరం

సీతానగరం: మండల అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గళ్లలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. సినీనటుడు చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని జరిపిన ఈ కార్యక్రమాన్ని అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏడిద బాబ్జి ప్రారంభించారు. శిబిరంలో 52 మంది రక్తదానం చేశారు.

కొంకుదురు పంచాయతీ సిబ్బందికి సత్కారం


కొంకుదురులో పంచాయతీ సిబ్బందిని సత్కరిస్తున్న సర్పంచ్ సత్తి వీరమణి

బిక్కవోలు: కొంకుదురు గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన స్వాతంత్య్ర వేడుకలలో భాగంగా గ్రామానికి విశేష సేవలు అందిస్తున్న సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్తి వీరమణి, సొసైటీ మాజీ అధ్యక్షుడు సత్తి నాగిరెడ్డి రాజా దంపతులు.. పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులను సన్మానించి, నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కొంకుదురు పీవీ, నల్లమిల్లి అమ్మిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతా శ్రీనివాస్‌రెడ్డి, కొమరిపాలెం డీసీ అధ్యక్షుడు కొవ్వూరి వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు


విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ గంగాభవాని, సూరిబాబు దంపతులు

రంగంపేట: దాతల సహకారాన్ని అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ గండి వెంకటేశ్వరరావు అన్నారు. పాత వీరంపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామానికి చెందిన యేసులంక సుబ్బారావు గ్రామాభివృద్ధికి ఎంతో పాటు పడ్డారని కొనియాడారు. ఆయన పేరుతో యేసులంక సుబ్బారావు ముత్యాలమ్మ అనే ఫౌండేషన్ ఏర్పాటు చేసి వారి కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు రూ.10 వేలు, రూ.2 వేలు చొప్పున నగదు, మెమెంటోలను గ్రామ సర్పంచ్ యేసులంక గంగాభవాని, సూరిబాబు దంపతులు అందజేశారు. అలాగే 500 పైన మార్కులు సాధించిన మరో ఏడుగురు విద్యార్థులకు మెమెంటోలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దుర్గ, పాఠశాల మాజీ చైర్మన్ పెనుమాక వెంకన్నబాబు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు అవార్డులు


కలెక్టర్ ప్రశాంతి, మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా పురస్కారాలు అందుకుంటున్న సుమంత్ (అనపర్తి సీఐ), బీఎస్‌వీవీ కృష్ణ (బిక్కవోలు తహసీల్దార్), మాచవరపు శ్రీనివాస్ (బలభద్రపురం వీఆర్వో), డాక్టర్ దుర్గాదేవి (బిక్కవోలు పీహెచ్‌సీ), శామ్యూల్ జాన్ (బిక్కవోలు ఏవో), వీరయ్య గౌడ్ (రాజానగరం సీఐ), ఝాన్సీ (ఎంపీడీవో, రాజానగరం), డాక్టర్ రమేష్‌బాబు (రఘుదేవపురం)

సాక్షి, నెట్‌వర్క్: రాజానగరం, అనపర్తి నియోజకవర్గాలకు చెందిన పలువురు ఉద్యోగులు విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించి ఉత్తమ అవార్డులకు ఎంపికయ్యారు. రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ప్రశాంతి, రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి.


దివాన్ చెరువులోని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు


రాజానగరం ఎస్సైలు, కానిస్టేబుళ్లు


కొమరిపాలెంలో అమ్మవారికి అభిషేకం చేస్తున్న మాజీ ఎంపీపీ కొవ్వూరి జ్యోతిర్మయి, సత్యనారాయణరెడ్డి దంపతులు

భక్తిశ్రద్ధలతో మహా కుంభాభిషేకం


గోదావరి జలాలతో క్యూలో వేచి ఉన్న భక్తులు

బిక్కవోలు: కొమరిపాలెం గ్రామంలోని కనక దుర్గమ్మ ఆలయంలో మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసంలోని నాలుగో శుక్రవారాన్ని పురస్కరించుకుని సుమారు 30 వేల మంది భక్తులు గోదావరి జలాలను తీసుకువచ్చి, అమ్మవారికి అభిషేకం చేశారు. ముందుగా అమ్మవారికి మాజీ ఎంపీపీ కొవ్వూరి జ్యోతిర్మయి, సత్యనారాయణరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అభిషేకం ప్రారంభించారు. ఈ సందర్భంగా బలభద్రపురం గ్రామానికి చెందిన కొవ్వూరి వెంకటరెడ్డి, వెంకయ్యమ్మ దంపతులు, కొవ్వూరి సతీష్‌రె డ్డి, శ్రీదేవి దంపతులు భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కొవ్వూరి పాపారెడ్డి, మల్లిడి పెద్దిరెడ్డి, జామి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.